ఆలయ అభివృద్ధికి సహకరించాలి

- పనులు పూర్తి కాగానే దేవాదాయ శాఖకు అప్పగిస్తాం
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని మంజూర్‌నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కాగానే తామే దేవాదాయ శాఖ, టీటీడీకి అప్పగిస్తామన్నారు. తిరుమలలో మాదిరిగానే ఆలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 10న ఉత్తర ద్వార దర్శనం, 11న ధనుర్మాసం పురస్కరించుకొని కూడార్లై ఉంటుందని, 12న గోదాదేవి కల్యాణం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని గండ్ర కోరారు. సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం ఇచ్చే వరకూ పోరాటం ఆగదు

- కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలి
- ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

బస్సు జాతలో మాట్లాడుతున్న ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

ములుగురూరల్, డిసెంబర్ 27 : ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇచ్చే వరకు పోరాటం ఆగదని ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ జయలక్ష్మి అన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడటంలో అహర్నిశలు ఆశలు పనిచేస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఆశల రాష్ట్ర బస్సు జాత ములుగు జిల్లా కేంద్రానికి చేరుకోగా డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ప్రధాన రోడ్డు మీదుగా బోనాలు, బతుకమ్మలు, కోలాట నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కలెక్టరేట్ సెంటర్‌లో ఆర్ నీలాదేవి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో జయలక్ష్మి మాట్లాడారు. ఎన్‌సీల పేరుతో టార్గెట్లు బెట్టి ఆశ కార్యకర్తలను వేధించడం సరికాదన్నారు. శ్రమ దోపిడీ చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై పెట్టే బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నదని అన్నారు. వైద్యాన్ని కార్పొరేట్‌మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో ప్రధాని మోదీ మునిగి తేలుతున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలో భాగంగా ఆశల కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది గడుస్తున్నా అసంఘటిత కార్మికులకు కనీస వేతనం విషయంలో న్యాయం చేయడం లేదన్నారు. విద్య, వైద్యం, ప్రజలకు అందే మౌలిక వసతులపై ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు బడ్జెట్ తగ్గిస్తూ పోతున్నాయని, బడా బాబులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామోర కిరణ్, బస్సు యాత్ర బృందం సభ్యులు గంగమని సునీత, పద్మ, సాధన, బాలమని, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్, తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎండీ గఫూర్, గుండెబోయిన రవిగౌడ్, ఉపేంద్రాచారి, ప్రవీణ్, రవి, మంజుల, శ్రావ్య, నాగమణి, రజిత, కవిత, సుమలత, ప్రభావతి, సుదా, పూర్ణ, మల్లక్క పాల్గొన్నారు.

కిరణ్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

బాధితుడికి గండ్ర పరామర్శ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : కిరణ్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భూ పాలపల్లి మండలం కమలాపురం గ్రామంలో గురువారం కొంతమంది కాంగ్రెస్ నాయకులు చేసిన దా డిలో బోనాల కిరణ్ గాయపడి భూపాలపల్లిలో చికి త్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గం డ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం దవాఖానకు వెళ్లి బోనాల కిరణ్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలకు ఎంపిక

ఏటూరునాగారం, డిసెంబర్ 27 : సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండల కేంద్రానికి చెందిన జాడి రాధిక, హర్షిత్ ఎంపికయ్యారని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 27నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరుగుతున్న బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏటూరునాగారం క్రీడాకారులు 12మంది పాల్గొంటున్నట్లు కుమారస్వామి తెలిపారు. మంచర్ల మన్విత, హరిప్రియ, సాయి రశ్మిత, సంజన, శ్రీతిజ్ఞత, బాలుర విభాగంలో గీకురు భరత్‌కుమార్, వెంకటసాయి, అఖిల్, ఇమ్రాన్, రాజేశ్, వర్షిత్‌లు పాల్గొంటున్నారని కుమారస్వామి తెలిపారు.

ఆదివాసీ ప్రజాసంఘాల మండల కమిటీ

మంగపేట, డిసెంబర్ 27 : మండలంలోని మల్లూరు శివారు సమ్మక్క సారక్క గుడి ఆవరణలో ఆదివాసీ ప్రజాసంఘాల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా తాటి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా డబ్బుల ముత్యాలరావు, కార్యదర్శులుగా ఎట్టి సారయ్య, తోలెం సుధాకర్, పూనెం రాములు, కల్తి రామకృష్ణ, కొమురం రవి, కోశాధికారులుగా పోదెం నాగేశ్, జబ్బ నరేశ్, అన్నెబోయిన సమ్మయ్య, పూనెం ప్రశాంత్, సలహాదారులుగా గొప్ప వీరయ్య, తోలెం నర్సింహారావు, నల్లెబోయిన లక్ష్మణరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మారబోయిన గోవర్ధన్, మద్దెల స్వామి, సమ్మక్క సారక్క పూజారి పిట్టల సారయ్య పాల్గొన్నారు.

అనర్హులను తొలగించాలని వినతి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల దవాఖానలో అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని తక్షణమే తొలగించాలని కోరుతూ శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర నాయకుడు ఎస్‌పీకే సాగర్ వినతిపత్ర ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా 2023 డిసెంబర్‌లో 141 మందికి స్థానిక ఎమ్మెల్యే రికమండేషన్‌తో డబ్బులు తీసుకొని ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని కోరుతూ కలెక్టర్‌కు ఎన్నో సార్లు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్, వైద్య శాఖ మంత్రి స్పందించి విచారణ జరిపి అనర్హులను తొలగించాలన్నారు.

మిర్చి రైతులు అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్, డిసెంబర్ 27: నల్లి, తామరపై మిర్చి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ సంక్షేమ సంఘం సొసైటీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంతో పాటు బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, సూరారం, అంబట్‌పల్లి, బెగ్లూర్, ఎల్‌కేశ్వరం గ్రామాల్లోని మిర్చి తోటలను రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చీడపీడల నివారణకు సూచనలు చేశారు. రైతులు కృష్ణారావు, తిరుపతి, కిషన్‌రావు, సత్యనారాయణరెడ్డి, మల్లయ్య, రాజన్న, భాస్కర్ పాల్గొన్నారు.

మెపా మండల అధ్యక్షుడిగా మేకల రమేశ్

వెంకటాపూర్, డిసెంబర్ 27 : మండల ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మండల అధ్యక్షుడిగా మేకల రమేశ్‌ముదిరాజ్‌ను నియమించారు. జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రమేశ్‌కు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కారదర్శి నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు సాదు రఘు, రవీందర్, రాజన్న పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

మొగుళ్లపల్లి, డిసెంబర్ 27 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన నాగపురి వెంకటస్వామి (55) గురువారం తాటి చెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా కాలు జారి కిందపడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి

ములుగురూరల్, డిసెంబర్ 27 : ములుగు మండలం ఏజెన్సీ గ్రామాలైన అంకన్నగూడెం, సర్వాపురం, రాయినిగూడెం, పంచోత్కులపల్లి, కొత్తూరు తదితర గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్టు అధికారులు సూచించారు. కొన్ని రోజులు ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో సంతరిస్తున్న పెద్ద పులి తాడ్వాయి అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి నల్లబెల్లి మండలంలోకి వెళ్లిందని, శుక్రవారం నల్లబెల్లి వైపు పాద ముద్రల ఆధారంగా అక్కడి అధికారులు నిర్ధారించారన్నారు. అయితే ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాల్లోకి పశువులను తీసుకెళ్లొద్దని తెలిపారు. సర్వాపురం అటవీ ప్రాంతంలోని కాకిమడుగు, చింతమడుగు పరిసర ప్రాంతాల్లో పులి సంచరించిందనే పుకార్లు అవాస్తవమన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా మూడు రోజులుగా గ్రామాల్లో డప్పు చాటింపు వేసి అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. పులి గ్రామ అటవీ ప్రాంతంలోకి రాలేదన్నారు. పులి కనిపిస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, దానికి హాని తలపెట్టవద్దని కోరారు.

దేవాదుల ఎత్తిపోతల మోటర్లు బంద్

కన్నాయిగూడెం, డిసెంబర్ 27 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల వద్ద శుక్రవారం అన్ని మోటర్లను బంద్ చేశారు. ముందుగా ఫేస్-3 లోని రెండు మోటర్లను బంద్ చేసి, ఫేస్-2 లోని ఒక మోటర్‌ను ఆలస్యంగా బంద్ చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరానికి ఇప్పటివరకు మోటర్ల ద్వారా 7.211 టీఎంసీల గోదావరి నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలించినట్లు తెలిపారు. కాగా, తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో 12 వేల క్యూసెక్కులు వస్తుండటంతో రెండు గేట్లు ఎత్తి 11,310 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

రాష్ట్రస్థాయికి జిల్లా క్రీడాకారుల ఎంపిక

కృష్ణ కాలనీ, డిసెంబర్ 27 : సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో భాగంగా జిల్లాకు చెందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, సైక్లింగ్ క్రీడా పోటీలకు పంపించినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు శుక్రవారం తెలిపారు. మెదక్‌లో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలకు జిల్లా నుంచి 40మంది క్రీడాకారులు, కోచ్, మేనేజర్లు, హైదరాబాద్‌లోని మహేశ్వరం రోడ్డులో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడా పోటీల్లో 40మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

ఏజెన్సీలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

జీఎస్పీ రాష్ట్ర నాయకుడు పూనెం సాయి

మాట్లాడుతున్న పూనెం సాయి

వాజేడు, డిసెంబర్ 27 : ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశమైందని, ఆదివాసీ గ్రామాల్లో విద్యా వ్యవస్థ మరింతగా దిగజారిపోయిందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి ఆరోపించారు. మండలకేంద్రంలో శుక్రవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్యకార్యకర్తల సమావేశం కారం ఆనంద్ అధ్యక్షతన నిర్వహించగా సాయి హాజరై మాట్లాడారు. ఏజెన్సీలో విద్యావ్యవస్థ మెరుగుపర్చాలని ఐటీడీఏ అధికారుల దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఐటీడీఏ విద్యాశాఖ అధికారి(డీడీ) పోచం తీరుతో పాఠశాలల్లో సరైన విద్య అందండం లేదని ఆరోపించారు. డీడీ పోచంను తక్షణమే అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఏజెన్సీ విద్యా వ్యవస్థపై సమగ్ర సర్వే చేసి ఆదివాసీ సమాజానికి మెరుగైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పునెం ప్రతాప్, సతీశ్ పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

పార్టీ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్

కృష్ణ కాలనీ, డిసెంబర్ 27 : సమసమాజ నిర్మాణమే ధ్యేయమని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో పార్టీ వందేళ్ల వేడుకను పురస్కరించుకొని అరుణ పతాకాన్ని రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సీపీఐ పనిచేస్తున్నదన్నారు. వందేళ్ల చరిత్రలో ఎన్నో పోరాటాలు చేసి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సీపీఐకే దక్కిందన్నారు. కారల్ మార్క్స్ కాలనీలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారందరికీ ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సీపీఐ వార్డు కౌన్సిలర్ నూకల భూలక్ష్మి, జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, నూకల చంద్ర మొగిలి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, లోకిని రమేశ్, గోనెల తిరుపతి, పీక రవి, యాకూబ్ పాషా, గోలి లావణ్య, స్వరూప, సంధ్య, స్వప్న, రజిత పాల్గొన్నారు.

సీపీఐ జెండాల ఆవిష్కరణ

ములుగురూరల్, డిసెంబర్ 27 : ములుగు మండలంలోని రాయినిగూడెం, లాలాయిగూడెం, కాసిందేవిపేట, పత్తిపల్లి, పొట్లాపూర్, అబ్బాపూర్, మల్లంపల్లి, ఇంచర్ల తదితర గ్రామాల్లో సీపీఐ పార్టీ జెండాలను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అమ్జద్‌పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 100 యేళ్లు పూర్తి చేసుకుందన్నారు. నాయకులు మంకిడి కృష్ణ, ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, తిరుపతి, గుడిమీద సదయ్య, మట్టెవాడ రాజయ్య, మర్రి స్వామి, మహేందర్, రాజు, ముత్తయ్య, లక్ష్మయ్య, లక్ష్మి, సమ్మక్క, సుశీల పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

18వ రోజుకు చేరిన నిరవధిక దీక్ష

ములుగురూరల్, డిసెంబర్ : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మె 18వ రోజుకు చేరుకుంది. భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యోగులు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమడి కరుణాకర్, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, కోశాధికారి కుమార్‌పాడ్యా, సభ్యులు చిరంజీవి, దేవేందర్, ప్రవీణ్, ప్రతిభ, నాగలక్ష్మి, హరిత, అశ్విని, కవిత, రాధిక, జ్యోతి, గంగా, శ్రీదేవి, భారతీ, అనిత పాల్గొన్నారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి సిబ్బందితో మాట్లాడారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. నమోదైన సైబర్ నేరాలను తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. రికార్డులు, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో పొందుపర్చాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లకు సంబంధించిన నూతన సమాచారం ప్రతి నెలా సేకరించి నమోదు చేయాలన్నారు. ఆయన వెంట సీఐడీ నరేశ్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేశ్, హోంపాల్, శ్రీలత, సిబ్బంది ఉన్నారు.

నేడు ఉపాధి హామీ ప్రజా వేదిక'

మహదేవపూర్, డిసెంబర్ 27 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు (శనివారం) ఉదయం 10 గంటలకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన పనులపై 14వ విడుత సామాజిక తనిఖీ నివేదికపై ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని గ్రామాల జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

సీఆర్టీలకు వెన్నంటి ఉంటాం

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

శ్రీపాల్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సీఆర్టీలు

ఏటూరునాగారం, డిసెంబర్ 27 : సీఆర్టీలకు తాము వెన్నంటి ఉంటామని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉంటామని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద సీఆర్టీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. శిబిరాన్ని శుక్రవారం పీఆర్టీయూ రాష్ట్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు దీటుగా బోధన చేస్తున్న సీఆర్టీలను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరంసోతు రాజు, తిరుపతి, హరిలాల్, దేవులపల్లి సత్యనారాయణ, కోడి వెంకటేశ్వర్లు, అరుణ్, కిషన్, శ్రీను, శ్రీనివాస్, మల్లయ్య, చందు, సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షుడు పొడెం రవీందర్, రాజు, నరేశ్ పాల్గొన్నారు.

సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలి..

ఎన్నికల ముందు బట్టి విక్రమార్క తన పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దుర్గం నరేశ్ కోరారు. చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తున్న సీఆర్టీలు, విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్లు, వైద్యశాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు వివిధ రంగాల్లో ఔటు సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న వారందరినీ ప్రభుత్వం క్రమబద్ధీకరించాలన్నారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో ప్రజాసంఘాలను కలుపుకుని న్యాయ పోరాటం చేస్తామన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

మహాముత్తారం, డిసెంబర్ 27 : ప్రభుత్వం మౌనం వీడి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు జాటోత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 17 రోజులుగా ఉద్యోగులు చేస్తున్న నిరాహార దీక్షతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యాలయాలలో పనులు స్తంభించిపోయాయన్నారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న వేళ విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మహనీయుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

మంగపేట, డిసెంబర్ 27 : అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గుగ్గిల్ల సురేశ్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మాట్లాడారు. ఈ మహనీయుల చిత్ర పటాలను కార్యాలయాల్లో ఏర్పాటు చేయడంతోపాటు, వారి సేవలు స్మరిస్తూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు విధిగా నిర్వహించేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. సమావేశంలో లంజపెల్లి సారయ్య మాదిగ, నాగయ్య, ఆదినారాయణ, సమ్మయ్య తిప్పని సత్యం, లక్ష్మీనారాయణ, శ్యాంబాబు, సత్యనారాయణ, నర్సింహారావు పాల్గొన్నారు.

దశాబ్ది సంపద వనాల ఆర్చ్ గేటును సరిచేసిన జీపీ సిబ్బంది

దశాబ్ది సంపద వనాల గేటును సరి చేసిన అధికారులు

'నమస్తే' కథనానికి స్పందన

మహదేవపూర్, డిసెంబర్ 27 : మండలంలోని సూరారం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలకు వేళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా వంగి ఉన్న దశాబ్ది సంపద వనాల ఆర్చీ గేటును అధికారులు సరి చేశారు. గురువారం 'ప్రమాదకరంగా సంపద వనాల ఆర్చీ గేటు' కథనం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమవగా అధికారులు స్పందించారు. ఎంపీవో ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం వంగి ఉన్న ఆర్చి గేటును జీపీ కార్యదర్శి అంజలిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సరి చేశారు. దీంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యాంగుల సమితి అధ్యక్షుడిగా శ్రీధర్‌నాయక్

ఏటూరునాగారం, డిసెంబర్ 27 : ఏటూరునాగారం మండల దివ్యాంగుల సమితి కమిటీ అధ్యక్షుడిగా ఆకులవారిఘనపూర్‌కు చెందిన బానోత్ శ్రీధర్‌నాయక్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమితి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. పూర్తి స్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

చట్ట వ్యతిరేకులపై చర్యలు తీసుకోవాలి

నెల వారీ సమీక్షలో ఎస్పీ శబరీష్

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ శబరీష్

ములుగురూరల్, డిసెంబర్ 27 : నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు జరగకుండా చూడాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు, ఆర్థిక నేరాల్లో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తు ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలన్నారు. పీఎస్ పరిధిలోని గ్రామాలను సందర్శించి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించాలని సూచించారు. కొత్తగా సీసీ టీవీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరిగే నేరాల్లో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేడారం మినీ జాతర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై సైతం ఆయన సమీక్షించారు. సమావేశంలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్‌బీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సీఐలు రవీందర్, శ్రీనివాస్, కుమార్, ఎస్సైలు రామకృష్ణ, సతీశ్, కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తాజుద్దీన్, సూరి, కృష్ణప్రసాద్, తిరుపతి, వెంకటేశ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులకు పరామర్శ

మార్కండేయ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్ల మార్కండేయ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం మాజీ ఎంపీపీ మండల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మండల రవీందర్‌రెడ్డి మార్కండేయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట సీనియర్ నాయకులు పింగిళి రవీందర్‌రెడ్డి, పినగాని నర్సయ్య, నలిమెల తిరుపతి, గౌడ మహేశ్, నలిమె ల సదయ్య, రాజపాల్‌రెడ్డి, చిందం కిరణ్, ఐలాపురం శంకర్, ఎడ్ల నరేశ్ తదితరులు ఉన్నారు.

దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జీఎస్‌ఆర్

కృష్ణకాలనీ, డిసెంబర్ 27 : దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన గొప్ప నాయకుడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి..

ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు)/గోవిందరావుపేట, డిసెంబర్ 27 : మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఏటూరునాగారంలో సమ్మె చేస్తున్న సీఆర్టీల శిబిరం వద్ద పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, సంఘం నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, ఖలీల్, మాజీ జడ్పీటీసీ చందు, వావిలాల నర్సింగారావు, గౌస్, సులేమాన్, శివకుమార్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, సీలం, రాంబాబు, భాగ్య, వెలగందుల మాధవ్, గోపాల్, కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం జేఏసీ కన్వీనర్ చరణ్‌రాజ్ జేఏసీ తరపున నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు)లో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్‌హుస్సేన్, నాయకులు మన్యం సునీల్, దనపనేని నాగరాజు, జల్లిగంపల కళాధర్, చిట్టెం సాయి, శ్రీరాముల రమేశ్ పాల్గొన్నారు. గోవిందరావుపేటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, వెంకన్న, జనార్దన్‌రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565